# నమస్తే తెలంగాణ

DISTRICT SUPPLEMENT

# రంగారెడ్డి

శనివారం 21 అక్టోబర్ 2023

SATURDAY, OCTOBER 21, 2023

RANGAREDDY










## కేసీఆర్ బీమా..

# ప్రతి ఇంటికీ ధీమా

ప్రజా శ్రేయస్సే పరమావధిగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తున్నది. ప్రజలు బాగుండాలన్న సదుద్దేశంతో సంక్షేమానికి పెద్దపీట వేసింది. పొద్దున్న లేచింది మొదలు చెట్లు, పుట్టలు, పొలాల్లో తిరిగే రైతన్నలకు ధైర్యమిచ్చేలా రైతు బీమా పథకానికి శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. రైతు చని పోతే ఆ కుటుంబానికి రూ.5లక్షలు ఇచ్చి ఆదుకుంటూ వారు రోడ్డున పడకుండా భరోసానిస్తున్నది. జిల్లాలో ఇప్పటివరకు 4,413 మంది రైతు కుటుంబాలకు రూ.200.20కోట్ల సాయాన్ని అందజేసి ఆదుకున్నది. రైతుబీమా తరహాలోనే తెల్ల రేషన్ కార్డుదారులందరికీ రూ.5లక్షల ఇన్సూరెన్స్ వర్తిం చేలా బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో చేర్చడం పేద ప్రజలకు వరంగా మారనున్నది. లబ్ధిదారుల ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే చెల్లించనున్నది. దీంతో రంగారెడ్డి జిల్లాలో 5.58 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగను న్నది. ఏ కారణంతోనైనా మరణిస్తే పది రోజుల్లోనే బాధిత కుటుంబానికి పరిహారం అందేలా చర్యలు తీసుకోనున్నది. జిల్లాలో తెల్లరేషన్ కార్డు దారులు 5,58,664 మంది ఉండగా, అన్ని కుటుంబాలకు కేసీఆర్ బీమా పథకం రక్షణ కవచంలా నిలవను న్నది. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఈ కొత్త పథకానికి సబ్బండ వర్ణాలు హర్షం వ్యక్తం చేస్తు న్నాయి. కారు గుర్తుకు ఓటు వేసి మళ్లీ అధికారంలోకి తీసుకొస్తామంటూ జిల్లావాసులు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారు.

– రంగారెడ్డి, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ)

- రైతు బీమా తరహాలో సరికొత్త పథకం
- రేషన్ కార్డు ఉన్న కుటుంబానికి రూ.5లక్షల ఇన్సూరెన్స్
- జిల్లాలో 5.58లక్షల కుటుంబాలకు ప్రయోజనం
- మృతి చెందిన పది రోజుల్లోనే పరిహారం అందజేత
- ప్రీమియం డబ్బులనూ ఎల్ఐసీకి చెల్లించనున్న ప్రభుత్వం
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు జిల్లా ప్రజానీకం ఫిదా

7




చేవెళ్లలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి మహేందర్‌రెడ్డి

## ఉమ్మడి జిల్లా..

# బీఆర్ఎస్ కంచుకోట

'బీఆర్ఎస్‌కు కంచుకోటగా ఉన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో అభ్య ర్థుల విజయం ఖాయమని మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలోని కేజీఆర్ గార్డె న్‌లో బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీలు ఉనికి కోసమే ప్రజలను మభ్య పెడుతున్నాయన్నారు. చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జి, ఎంపీ గడ్డం రంజి త్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ హ్యాట్రిక్ సీఎం కేసీఆర్...చేవెళ్లకు హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా కాలె యాదయ్య విజయం ఖాయమన్నారు. ఎమ్మెల్యే కాలె యాదయ్య మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గ అభి వృద్ధికి వేల కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించిందని, మళ్లీ ఆశీర్వదించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు.

– షాబాద్/చేవెళ్ల టౌన్, అక్టోబర్ 20

- ఉనికి కోసమే కాంగ్రెస్, బీజేపీలు ప్రజలను మభ్య పెడుతున్నాయి
- భారీ మెజార్టీతో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు ఖాయం
- మంత్రి మహేందర్‌రెడ్డి
- చేవెళ్లకు హ్యాట్రిక్ విజయం : ఎంపీ రంజిత్‌రెడ్డి
- ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే కాలె యాదయ్య
- చేవెళ్ల కేజీఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్ సమావేశం

8

# పెరుగుతున్న బీఆర్ఎస్ బలగం

- మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన కందుకూరు మండలంలోని సార్లరావుల పల్లి తండావాసులు
- మంత్రిని గెలిపించుకుని తీరుతామని సంపూర్ణ మద్దతు
- కాంగ్రెస్, బీజేపీ నాయకులను ఊర్లోకి రానివ్వమంటూ వెల్లడి

8



మంత్రి సబితారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన సార్లరావులపల్లి తండా యువకులు





